క్లుప్తంగా

బీసీలకు సీట్లు కేటాయించాలి



మోర్తాడ్(బాల్కొండ): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు పేర్కొన్నారు. మోర్తాడ్‌లోని గంగపుత్రసంఘం భవనంలో బుధవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలపై పథకాలు పొందుపరచాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కొట్టూరు చంద్రకాంత్, నర్సన్న, కీర్తి యుగంధర్, గోవర్ధన్, శ్రీకాంత్, సోమహేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ఆర్మూర్‌టౌన్: సీజనల్ వ్యాధులకు గురికాకుండా ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పట్టణ ఆరోగ్య పర్యవేక్షకుడు చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు కీటక జనిత వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. వైద్యురాలు స్రవంతి, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదిగ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో సెప్టెంబర్ 2వ వారంలో జరిగబోయే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా దాసరి ఆదిత్య ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ ప్రమోద్, ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ నాగం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేయండి



బోధన్: ఎన్డీఎస్ఎల్ కార్మికులకు న్యాయం చేయాలని కార్మికసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో కార్మికులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారం 19వ రోజు కొనసాగాయి. దీక్షలో కార్మికులు షరీఫ్, అబ్దుల్ రషీద్‌లు కూర్చున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

దశాబ్ది వనం పరిశీలన



ఎడపల్లి(బోధన్): మండలంలోని అలీసాగర్ ఉద్యానవనం వద్ద చేపట్టిన దశాబ్ది వనాల పెంపకాన్ని కేంద్ర బృంద సభ్యులు బుధవారం పరిశీలించారు. వనం పెంపకాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వనంలో 1000 మొక్కలు పెంచుతున్నారు. వనం చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ఎంపీడీవోకు సూచించారు. కేంద్ర బృంద సభ్యులు రమేష్, శరత్, జిల్లా ప్లాంటేషన్ అధికారి కపిల్, జ్యోతి పాల్గొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



మాక్లూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి లిస్టులో పేరు ప్రకటించటంపై ఆనందం వ్యక్తం చేస్తూ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా బుధవారం మాక్లూర్‌లోని విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు గణేశ్‌గుప్తాకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

శిథిలావస్థలో వంతెన

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు



ముప్కాల్- కొత్తపల్లి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న వంతెన

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రం నుంచి కొత్తపల్లి వరకు గల రోడ్డుపై గుండెవాగు వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉంది. దీంతో ఎప్పుడు కూలతుందోనని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి 44బైపాస్ నుంచి కొత్తపల్లి, ముప్కాల్‌కు వెళ్లటకు అప్రోచ్ రోడ్డు ఈ వంతెనకు సమీపంలోనే ఉంది. అంతేకాకుండ ముప్కాల్‌లో పడి లేచిన మర్రి చెట్టు వంతెన పక్కనే ఉంది. దీంతో నిత్యం వందలాది వాహనాలు ఈ వంతెనపై నుంచి రాకపోకలు సాగిస్తాయి. ఈ వంతెనను గుండెవాగు పై నిర్మించారు. వంతెనకు ఇరు వైపులా ఉన్న రక్షణ గోడలు పడిపోయాయి. వంతెనపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో వర్షపు నీరు నిలిచి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వంతెనకు సమీపంలో జాతీయ రదారి 44 అండర్‌వే బ్రిడ్జి ఉంది. ఆ బ్రిడ్జి కిందకూడ రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రోడ్డు కూడా అధ్వానం..

ముప్కాల్ నుంచి కొత్తపల్లి మీదుగా పెద్ద వాగు రోడ్డు వరకు లింకు రోడ్డు ఉంది. ఈ రోడ్డు కొత్తపల్లి వరకు పూర్తిగా గుంతలమయంగా మారింది. చినుకు పడితే చిత్తడి అయ్యేలా మరింది. రోడ్డు విస్తరణ, మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. కానీ ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రమాదాలు జరగకముందే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, శిథిలావస్థ వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులను ప్రారంభిస్తాం. రోడ్డు పనుల్లోనే వంతెన నిర్మాణ పనులు కూడా ఉన్నాయి. పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

– రవీందర్‌రెడ్డి, డీఈఈ, ఆర్అండ్‌బీ బాల్కొండ

బీజేపీ విజయానికి కృషి చేయాలి



వ్యాపారులతో మాట్లాడుతున్న పండరీపూర్ ఎమ్మెల్యే

బోధన్: రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలని మహారాష్ట్ర ప్రాంత పండరీపూర్ బీజేపీ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే వివిధ రంగాల వ్యాపారులను కోరారు. పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించి, పలువురు వ్యాపారులను కలిశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, పథకాలను వివరించారు. నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అతి పెద్ద రాజకీయ పార్టీ బీజేపీ

బోధన్: ప్రపంచంలోనే బీజేపీ అతి పెద్ద రాజకీయ పార్టీగా నిలిచిందని, కేంద్రంలో మూడోసారి నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మహారాష్ట్ర ప్రాంత పండరీపూర్ బీజేపీ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే అన్నారు. సాలూరలోని టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన పార్టీ మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బోధన్‌లో బీజేపీ అభ్యర్థి విజయానికి పాటుపడాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యేను నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. పలువురు యువకులు పార్టీలో చేరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

భీమ్‌గల్: మండలంలోని పెద్దమ్మకాడి తండాలో బుధవారం పలు అభివృద్ధి పనులను జెడ్పీటీసీ రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సయ్య ప్రారంభించారు. సొసైటీ చైర్మెన్ శివసారి నర్సయ్య, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భీమ్‌గల్ మండలంలోని పలు బాధిత కుటుంబాలకు బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీపీ మహేష్, జెడ్పీటీసీ రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సయ్య పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులు మానుకోవాలి



మాట్లాడుతున్న మార చంద్రమోహన్‌రెడ్డి

ఆర్మూర్: బీఆర్ఎస్ నాయకులు గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులపై, కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడటం మానుకోవాలని టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి మార చంద్రమోమన్‌రెడ్డి హెచ్చారించారు. ఆర్మూర్‌లో బుధవారం కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ గ్రామాల్లో అమలు కాని జీవోలు తీసుకువచ్చి ప్రజలను మోసం చేసి మళ్లీ అధికారంలో రావాలని చూస్తున్నారని అన్నా రు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్‌ను రాష్ట్ర ఎన్నిల సంఘం అధికారులు త్వరగా అమలు చేయలన్నారు. ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. సాయిబాబాగౌడ్, చిన్నారెడ్డి, విట్టం జీవన్, పోశెట్టి పాల్గొన్నారు.

రుద్రూర్‌లోనే తొలి మండల కాంప్లెక్స్ భవనం



సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయం ప్రారంభిస్తున్న స్పీకర్

రుద్రూర్: రాష్ట్రంలో నూతన మండలాలు ఏర్పడిన తర్వాత తొలి మండల కాంప్లెక్స్ (సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయం) భవనం రుద్రూర్‌లోనే పూర్తి చేసి ప్రారంభినట్టు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ.32 కోట్ల పలు అభివృద్ధి పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. అలాగే లబ్ధిదారులకు పింఛన్లు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సమీకృత మండల కార్యాలయాల భవనంలో తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో బాల గంగాధర్, ఎంపీపీ అక్కపల్లి సుజాతను వారి కుర్చీలో కూర్చోబెట్టి పుష్పగుచ్ఛం అందచేసి అభినందించారు. స్పీకర్ మాట్లాడుతూ.. ప్రజలకు అన్ని కార్యాలయాలు ఒకే దగ్గర ఉండేలా కాంప్లెక్స్ నిర్మించారని, అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగు, సాగునీరు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ ఆర్డీవో రాజాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాజేశ్వర్, జెడ్పీటీసీ సరోజి గంగారాం, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రయాన్–3 విజయవంతంపై హర్షం



కమ్మర్‌పల్లిలో జాతీయ జెండాతో గ్రామస్తులు



ఆర్మూర్‌లో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు



ఆర్మూర్‌లో విద్యార్థుల సంబురాలు

సాక్షి నెట్‌వర్క్: భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) ప్రయోగించిన 'చంద్రయాన్–3' ప్రయోగం విజయవంతం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాలోని అన్ని మండలాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద, ప్రజా సంఘాల నాయకులు బుధవారం సాయంత్రం టపాసులు కాలుస్తూ, సంబురాలు చేసుకున్నారు. అలాగే పలు పాఠశాలల్లో విద్యార్థులు 'చంద్రయాన్', 'ఇస్రో' అక్షరాల్లో కూర్చొని, అభినందనలు తెలిపారు. అంతకుముందు ఉదయం పలు ఆలయాల్లో ప్రయోగం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్మూర్‌లోని దార్ల హనుమాన్ ఆలయంలో బీజేపీ నాయకులు, మహారాష్ట్ర వనీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి బాబురావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు విద్యాసంస్థల్లో ప్రయోగాన్ని టీవీల్లో ప్రత్యక్షంగా వీక్షించారు.







మోర్తాడ్‌లో చంద్రయాన్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన.. నవీపేటలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో.. పడగల్‌లో ల్యాండింగ్‌ను వీక్షిస్తున్న విద్యార్థులు

నిధుల మంజూరుపై హర్షం



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నికాల్‌పూర్, మారంపల్లి ఇరిగేషన్ లిఫ్టుల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. మారంపల్లికి రూ.77లక్షలు, నికాల్‌పూర్‌కు రూ.87.50లక్షలు మంజూరు చేస్తూ ఇరిగేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయా గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మారంపల్లిలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

కంటి వైద్య శిబిరం

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి నలంద పాఠశాలలో బుధవారం ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు విద్యార్థులందరికి కంటి పరీక్షలు నిర్వహించిన అవసరం ఉన్న వారి కళ్ల అద్దాలను అందజేవారు. ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి, నలంద యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.



బీజేపీతో మహిళల అభ్యున్నతి



మోర్తాడ్‌లో కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మహిళలు

మోర్తాడ్: బీజేపీతోనే మహిళలకు మంచి పథకాలు అందుతున్నాయని, అభ్యున్నతి సాధిస్తున్నారని కర్ణాటక నిప్పని ఎమ్మెల్యే శశికళ అన్నారు. మోర్తాడ్‌లో బుధశారం ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు జరిగితేనే అన్ని రకాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, గంగారెడ్డి, మోహన్, నరేష్, రమేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోస్రా బీసీ మోర్చా అధ్యక్షుడి రాజీనామా

వర్ని: మోస్రా మండల భారతీయ జనతా పార్టీ బీసీ మోర్చా అధ్యక్షులు స్వామ గౌడ్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం తన రాజీనామా పత్రాన్ని అధిష్టానానికి పంపినట్లు తెలిపారు. రాజీనామాకు గల కారణాలను ఆయన వెల్లడించలేదు.

నిరుద్యోగ భృతి చెల్లించాలి



భీమ్‌గల్/ఆర్మూర్‌టౌన్/నవీపేట: సీఎం కేసీఆర్ హామీ మేరకు రాష్ట్రంలో నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి ఇవ్వాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఆర్మూర్, భీమ్‌గల్, నవీపేటలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి మందుల బాలకృష్ణ, నియోజకవర్గ కన్వీనర్ మధు, యోగెశ్వర నర్సయ్య, పార్థ సారథి, హకీమ్, పఠాని ప్రవీణ్, ప్రశాంత్ నరేష్ చారి, ఉదయ్‌గౌడ్, సతీష్‌బబ్లూ, పసుపుల సాయికుమార్, పండరి తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో వర్షపునీరు నిల్వ ఉండొద్దు



మోర్తాడ్: వర్షాల వల్ల పంటపొలాల్లో చేరే నీరు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా చూడాలని, నిల్వ ఉంచవద్దని ఏవో అబ్దుల్ మాలిక్ సూచించారు. ఏర్గట్ల, దోంచందలలో బుధవారం ఆయన సోయా ఇతర పంటలను పరిశీలించారు. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో సోయా పంట బాగానే ఉందని దిగుబడికి ఇబ్బంది లేదన్నారు. ఎంపీపీ కొలిప్యాక ఉపేంద్ర, జెడ్పీటీసీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో కాషాయ జెండా ఎగరాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంజీవ్ రెడ్డి

డొంకేశ్వర్(ఆర్మూర్): వచ్చే ఎన్నికల్లో ఆర్మూర్‌లో బీజేపీ విజయం సాధించి, కాషాయ జెండా ఎగరాలని మహారాష్ట్ర వాణి నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నూత్‌పల్లిలో బుధవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఆర్మూర్‌లో భయానక వాతావరణం ఉందని, అధికార పార్టీ నాయకులే ఎమ్మెల్యేకు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పైడి రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ... రాముడు కావాలో, రావణుడు కావాలో ఆర్మూర్ ప్రజలు తేల్చుకునే సమయం వచ్చిందన్నారు. బీజేపీ ద్వారానే శాంతి పాలన సాధ్యమవుతుందన్నారు. అల్జాపూర్ శ్రీనివాస్, జీవీ నరసింహారెడ్డి, విజయభారతి, సురేందర్, పాలెపు రాజు, మారంపల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి



బోధన్‌టౌన్/బోధన్: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పట్టణంలోని బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పీఆర్సీ కమిటీని నియమించాలని. సెప్టెంబర్‌లో వేతనాలతో పాటు మధ్యంతర భృతిని చెల్లించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సంఘ ప్రతినిధులు ధర్మేందర్, శ్రీనివాస్‌రావ్, వహీద్, సలీం, కిశోర్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	గాంధీ (తెలుగు)-09.40
	పిజ్జా-3 ది మమ్మీ (తెలుగు) -1.00
	భోళా శంకర్ -4.00
	బ్లూ బీటల్(తెలుగు)-7.20
	గదర్-2 (హిందీ) -10.10
స్క్రీన్-2 –	జైలర్ (తెలుగు) -11.45, 3.10, 6.35 10.00
స్క్రీన్-3 –	గదర్-2 (హిందీ) -11.10, 5.35
	రఘువరన్ బీటెక్ - 2.45
	భోళా శంకర్ (తెలుగు) - 9.10
స్క్రీన్-4 –	కోక్ (తెలుగు) - 11.00, 2.35, 6.10, 9.45

సంక్షిప్తం

జానపద కళాకారులకు సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని జానపద కళాకారుల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చౌక లింగం,మైదం మహేష్‌లను సన్మానించారు. క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ మధుశేఖర్‌కు..

పెర్కిట్(ఆర్మూర్): ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ మధుశేఖర్ నియమితులయ్యారు. ఈసందర్భంగా దళిత సంఘాలు, లయన్స్ క్లబ్ అఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్వర్యంలో బుధవారం ఆయనను సత్కరించారు.

ఎల్‌వోసీ అందజేత

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో బుధవారం ఓ బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే షకీల్ రూ. లక్ష ఎల్‌ఓసీని అందజేశారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్‌లో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సర్పంచ్ ఎఖార్‌పాష అందించారు. బీఆర్ఎస్ నేతలున్నారు.

షెడ్డు కూల్చివేత

నవీపేట: మండల కేంద్రంలోని మార్కెట్ ప్రాంగణంలోని షెడ్డు నిర్మాణాన్ని సర్పంచ్ ఆసోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వేకువజామున కూల్చి వేశారు. ఇరుకైన స్థలంలో వ్యాపారులు, వినియోగదారులకు ఇబ్బందికరంగా మారడంతో షెడ్డును తొలగించారు.

నిధులు మంజూరు

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ గ్రామంలోని మున్నూరుకాపు కుల సంఘ భవనం నిర్మాణానికి ఎంపీ అరివ్వింద్ 'ఎంపీలాడ్స్' నిధుల నుంచి రూ. 4.95 లక్షలు మంజూరు చేశారు. చౌట్‌పల్లిలో బుధవారం నిధుల మంజూరు పత్రాలను మున్నూర్ కాపు సంఘ సభ్యులకు మల్లికార్జున్ రెడ్డి అందజేశారు.

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ

బోధన్ రూరల్ (బోధన్): మండలంలోని ఎరాజ్ పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను బుధవారం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. సర్పంచ్ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మి ఎన్డీసీసీ డైరెక్టర్ విడుదల గంగారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

హైస్కూల్ పరిశీలన

రుద్రూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం డీఈవో దుర్గాప్రసాద్ సందర్శించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. అనంతరం పాఠశాలలో రికార్డులను పరిశీలించారు.

అధికారులతో సమావేశం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత అధికారులతో, ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పన్ను ఖచ్చితంగా వసూలు చేయలని సిబ్బందికి సూచించారు.